# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | OCTOBER 2023 | NO. 11


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**

సామెతలు 24 : 1-10

1. దుర్జనులను చూచి మత్సరపడకుము వారి సహవాసము కోరకుము
2. వారి హృదయము బలాత్కారము చేయ యోచించును వారి పెదవులు కీడును గూర్చి మాటలాడును.
3. జ్ఞానమువలన ఇల్లు కట్టబడును వివేచనవలన అది స్థిరపరచబడును.
4. తెలివిచేత దాని గదులు విలువగల రమ్యమైన సర్వ సంపదలతో నింప-బడును.
5. జ్ఞానముగలవాడు బలవంతుడుగా నుండును తెలివిగలవాడు శక్తిమంతు-డుగా నుండును.
6. వివేకముగల నాయకుడవై యుద్ధము చేయుము. ఆలోచన చెప్పువారు అనేకు-లుండుట రక్షణకరము
7. మూర్ఖునికి జ్ఞానము అందదు గుమ్మము-నొద్ద అట్టివారు మౌనులై యుందురు.
8. కీడుచేయ పన్నాగములు పన్నువానికి తంటాలమారి అని పేరు పెట్టబడును.
9. మూర్ఖుని యోచన పాపము అపహాసకులు నరులకు హేయులు.
10. శ్రమ దినమున నీవు క్రుంగినయెడల నీవు చేతకాని వాడవగుదువు.

## అసాధారణమైన పనులను నెరవేర్చుటకు మీరు దైవికముగా పిలువబడ్డారు!

## You are divinely summoned to accomplish extra-ordinary deeds!

**రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి**



దానియేలు 11 : 32 దేవుడు మనలను సాధారణమైన జీవితమును జీవించుటకు సృజించలేదు మరియు పిలువలేదు అని జ్ఞాపకము చేస్తుంది. అయితే తమ దేవుని నెరుగువారు బలముకలిగి గొప్ప కార్యములు చేసెదరు (దానియేలు 11 : 32).

తన ప్రజలు ఆత్మసంబంధముగా పరిపూర్ణులుగా, క్రియలద్వార వారి విశ్వాసమును ప్రదర్శించేవారుగా ఉండాలని ఆయన కోరుకొనుచున్నాడు - ఎటువంటి సవాలుతో కూడిన పరిస్థితినైన ధైర్యముగా ఎదుర్కోవడము లేక ఎదిరించడము.

సాధారణ జీవితము ద్వార అసాధారణమైన విశ్వాసమును పొందుట అనేది సాధ్యము కాదని యేసు ఎరుగును, అందుకే ఆయన మనకు పరిశుద్ధాత్మను వాగ్దానము చేశాడు, మన బలమును (విశ్వాసమును) చూపించుటకు మనకు శక్తిని అనుగ్రహిస్తాడు.

అపొస్తలుల కార్యములు 1 : 8 సెలవిచ్చునదేమనగా, అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను. యేసు శిష్యుల జీవితములను మనము పరీక్షించినట్లయితే, పరిశుద్ధాత్మను పొందకమునుపు మరియు పొందిన తరువాత జీవితాలలో ప్రాముఖ్యమైన బేధమును గమనించగలము. కొంతమంది ప్రజల యెదుట యేసును మూడుసార్లు తృణీకరించిన పేతురు, వేలమంది ప్రజలయెదుట ధైర్యముగా సువార్తను ప్రకటించుటకు సామర్థ్యమును పొందుకున్నాడు.

తరువాయి భాగము 4వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !


5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)



REACHING NATIONS

## *from your dearly beloved brother...*



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**

Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**

Bro. N. Prakasam, M.A., General Manager
Dr. Rabinder Boaz, M.S.
Bro. K. Puratchivendan

**EDITORIAL BOARD**

Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran

**EDITOR, PUBLISHER & PRINTER**

Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**

sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**

www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**

Echo of His Call


**బలము తనదని ఒక మారు దేవుడు సెలవిచ్చెను**
**రెండు మారులు ఆ మాట నాకు వినబడెను**

**కీర్తనలు 62 : 11**



**Dr. A. Richard Samuel**

ప్రభువునందు ప్రియులారా!

మేము మీకు మన ప్రభువు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామములో శుభములు తెలియజేయుచున్నాము.

మా ప్రియులు, సహోదరులు డాక్టర్. రిచర్డ్ సామ్యేల్, ఎమ్. ఎ ; పిహెచ్. డి. మరియు ఆంగ్ల ఉపసంపాదకుడు 2023 ఆగష్టు 30వ తేదిన మహిమలో ప్రవేశించారు అని తెలియజేయుటకు మేము ఎంతగానో చింతించుచున్నాము. అతను ఇటీవల కాలములో అనారోగ్యముగా ఉండెను. అతను తన వ్రాతలు, పసంగాలు మరియు ఆలోచనలద్వార మాతో కలసి దీర్ఘకాలము సేవచేయుచుండెను. దయచేసి ఈ కష్ట సమయములో అతని భార్య, పిల్లలు మరియు మనవండ్లు మరియు మనవరాంద్ర కొరకు ప్రార్థించుము.

2వ తిమోతి 4 : 2 ప్రకారముగా వాక్యమును ప్రకటించుము! సమయమందును అసమయమందును ప్రయాసపడుము. మేము దేవుని వాక్యమును అనేక విధములుగా ప్రకటించుటకు ప్రయాసపడుచున్నాము.

- ⇨ అనేక భాషలలో సంఘ కార్యక్రమములను నిర్వహించడము
- ⇨ 16 భాషలలో ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికను ప్రచురించడము
- ⇨ మూడు భాషలలో అనగా తమిళ్, ఇంగ్లీషు మరియు హింది భాషలలో పోస్టల్ బైబిల్ కోర్సులను (బైబిల్ కోర్) అందించడము.
- ⇨ తమిళ్ మరియు ఇంగ్లీషు భాషలలో దూరవిద్య ద్వార వేదాంత కరస్పాండెన్స్ కోర్సులను అందించడము.
- ⇨ మూడు బైబిల్ కళాశాలలను నడిపించటము. నెహెమ్యా బైబిల్ కళాశాల (రెసిడెన్షియల్ మరియు సాయంకాల) హింది మరియు తమిళములో.
- ⇨ సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ( గ్రామ ఉన్నత పాఠశాల), ఇక్కడ సబ్జెక్టులు ఇంగ్లీషులో బోధించ బడతాయి.
- ⇨ అధిక వేగముతో 16 భాషలలో ముద్రించు సామర్థ్యము కలిగిన అధునాతన ప్రింటింగ్ ప్రెస్ నడుపుట
- ⇨ పేదవారిని లేవనెత్తు సమాజ కార్యక్రమములను నిర్వహించుట
- ⇨ అనేక బాషలలో క్రూసేడులను నిర్వహించడము

ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహించడము, ఈ ఛానెల్‌నందు యేసుక్రీస్తుయొక్క ప్రేమతో కూడిన సువార్తను తమిళ్, ఇంగ్లీషు, తెలుగు మరియు హింది భాషలలో ప్రసగించుట.

మేము అనుకూలమైన ఫలితములను పొందుకున్నాము, మరియు సర్వశక్తుడైన దేవునికి ఆయన కృపను బట్టి మహిమను చెల్లించుచున్నాము.

## యూట్యూబ్ పరిచర్య అభివృద్ధి చెందుట!

గతములో, ఆత్మసంబంధమైన ప్రపంచములో ఒక నమ్మకము ఉండేది అదేమనగా ఆధునిక సాంకేతిక సాధనములైన టెలివిజన్, ఇంటర్‌నెట్, మొబైల్‌ఫోన్స్ మరియుయూట్యూబ్ అనువాటిని ఉపయోగించకూడదు.

**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ✿ BIBLECOR - Postal Courses (3 languages) ✿ Media Ministry ✿ Online Courses ✿ Theological Correspondence Courses (2 languages) ✿ Church Planting ✿ Nehemiah Bible Colleges ✿ Gospel Printing Press ✿ Great Commission Partners ✿ St. Paul's Matriculation School ✿ Crusades ✿ Community Development

మేము కూడ అటువంటి అభిప్రాయమునే కలిగియుంటిమి. ఏదిఏమైనా, ఇటీవల కాలములలో, సాధారణ ప్రజలు సాంప్రదాయ వార్తలకు మూలమైన వార్త పత్రికలను, రేడియో మరియు పుస్తకముల మీద ఆధారపడటమును తగ్గించారు. వ్యక్తిగతముగా వారు కూడ కొన్ని ఆత్మసంబంధమైన సభలకు హాజరగుదురు అయితే కొందరు ఆత్మ సంబంధమైన కార్యక్రమములను ఆన్‌లైన్‌లో పాలుపంపులు పంచుకొందురు.

## మొబైల్ లేక సెల్‌ఫోన్స్

ప్రతి వయస్సులోని ప్రజలు, పిల్లలు మొదలుకొని యౌవనస్థులు మరియు పెద్దలవరకు, వారి ఆర్థిక పరిస్థితులతో సంబంధము లేకుండ, ఒకటి లేక అంతకంటే ఎక్కువగా మొబైల్ ఫోన్లలను స్వంతముగా కలిగియున్నారు. ప్రతి మొబైల్ ఫోన్ తరచుగా అనేక సిమ్ కార్డులను కలిగియుంటుంది. ప్రపంచవ్యాప్తముగా, అటువంటి మొబైల్ ఫోన్స్ మిలియన్లలలో వాడుకలో ఉన్నాయి.

ఒకే సమయములో వేలమంది ప్రజలను చేరుటకు ప్రారంభములో ఆత్మ సంబంధమైన వ్యక్తులచేత ఇష్టపడకపోయినప్పటికి ప్రస్తుతము మేము మొబైల్ ఫోన్లను ఉపయోగించుచున్నాము. వాటిని ఉపయోగించుటలో వ్యతిరేక ఫలితాలు సంబంధము కలిగియున్నప్పటికి, మేము ఆధునిక సమాజమును సువార్తతో చేరుటకు సెల్‌ఫోన్లను వాడుచున్నాము.

ప్రజలు ప్రపంచవార్తలను మరియు అనేక రకములైన వినోద కార్యక్రమములను వినుటకు మరియు చూచుటకు సెల్‌ఫోన్లను ఉపయోగించి-నప్పుడు, సువార్త వర్తమానములను వినుటకు కూడ వారికి అవకాశము ఉంటుంది. తొలి దినములలో, మేము 15 నిమిషములు టెలివిజన్‌నందు ప్రభువు యొక్క వర్తమానమును ప్రసంగించేవారము, దీనిని మేము సినిమాలు, నాటకాలు మరియు ప్రపంచవార్తలు ప్రసారమవుచున్న సమయములో కూడ చేశాము. మేము ఈ ప్రయత్నములనుండి అనుకూల ఫలితములను పొందుకున్నాము మరియు దీని ఫలితముగా, అనేక ఫుల్‌టైమ్ క్రైస్తవ ఆత్మ సంబంధమైన ఛానెల్స్ ప్రారంభమయ్యాయి. ఈ అభివృద్ధినుండి మేము లాభమును పొందుకున్నాము అనునది తృణీకరించలేనిది.

సెల్‌ఫోన్లు నాశనకరమగు సాధనములైనప్పటికి, మేము నిత్యనాశన-ము వైపునకు వెళ్లుచున్న ప్రజలను మరియు ఆత్మహత్య చేసుకోవాలనే నిర్ణయాలు తీసుకొను వారిని యేసుక్రీస్తు యొక్క శక్తిని పంచుకోవడము ద్వార రక్షించు ఉద్దేశముతో ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్‌ను సృజించాము. మేము ప్రతిరోజు ఉదయము 5 గంటలకు తమిళము, ఇంగ్లీషు, హిందీ మరియు తెలుగు భాషలయందు క్లుప్త వర్తమానమును ప్రసారము చేయుచున్నాము. ప్రపంచములోని ప్రజలను విమోచించే ఉద్దేశములతోనే ఈ వర్తమానములను ప్రసారము చేయుచున్నాము. మిలియన్ల ప్రజలు వారి సెల్‌ఫోన్లను లోకసంబంధమైన సంతోషము కొరకు ఉపయోగించడములో నిమగ్నమైనప్పటికి, అదే సాధనమును ఉపయోగించి క్రీస్తు లేకుండ జీవించుచు నిత్యాగ్నికి వెళ్లు ప్రజలు దానినుండి తమను తాము రక్షించుకొనగలరు. కాబట్టి, మేము కూడ ఈ ప్రజలకు ఈ సాంకేతిక పరిజ్ఞానము ద్వార పరిచర్య చేయుచున్నాము మరియు ప్రపంచములోని అన్ని విధములైన జీవితములను జీవించుచున్న వారు దీనినుండి ప్రయోజనమును పొందుకొనగలరు, మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు చూపించు ప్రేమతో ఓదార్పును పొందుకొనగలరు.

## మేము ఇక్కడ కొన్ని సాక్ష్యములను ప్రచురించుచున్నాము.

నేను ఆత్మసంబంధముగా అలసిపోయి మరియు నీరసముగా ఉన్నట్లు భావించుచుంటిని. మీ వర్తమానము నాకు ఆదరణ కలిగించి నన్ను లేవనెత్తినది.

జీవితములోని అనేక విపత్తుల వలన, నేను ఎంతమాత్రము జీవించాలని కోరుకొనలేదు. మీ యూట్యూబ్ ఛానెల్‌నందు మీ ప్రార్థనలు నా చిత్తమును బలపరచినవి కావున నేను ఇప్పుడు బ్రతకాలని అనుకొనుచున్నాను.

నేను రోగిని మంచముమీద పడియుంటిని. మీ యూట్యూబ్ ఛానెల్‌నందు ప్రసారమగు మీ సాక్ష్యములు నాకు స్వస్థతను తీసుకొనివచ్చాయి.

కుటుంబముగా, మేము మీ వర్తమానములను వింటాము మరియు మీ ప్రార్థనలలో పాలుపంపులు పొందుతాము. మేము సహవాసమును మరియు మా కుటుంబములో స్వస్థతను అనుభవించాము.

నేను రిటైర్డ్‌యైన దేవుని సేవకుడిని. మీ యూట్యూబ్ ఛానెల్ నాకు విస్తారమైన పనిని అప్పగించినది. నేను మీ వర్తమానములన్నిటిని తమిళము, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో చూస్తాను మరియు నేను పాలుపంపులు పొందుకొను అన్ని గ్రూపులలో వాటిని పంపిస్తు మరియు ఇతరులు వాటిలో పాలుపంపులు పొందునట్లు చేస్తున్నాను. ఇది నాకు ఫుల్‌టైమ్ జాబ్‌గా మారినది. ఇది ఒక చక్కని పరిచర్య, మరియు మీ వర్తమానములు నిజముగా ఆశీర్వాదకరముగా ఉన్నాయి అనగా ప్రపంచవ్యాప్తముగా ఉన్న అనేకమంది ప్రజల జీవితములను రక్షించేవిగా ఉన్నాయి. దానిని మీరు నిరంతరము కొనసాగించుము. నేను మిమ్మును గత 50 సంవత్సరములుగా చూచుచున్నాను కాబట్టి కష్టముతో కూడిన మీ పనిని నేను మెచ్చుకోకుండ ఉండలేను.

మేము మీ వర్తమానములను మీ యూట్యూబ్ ఛానెల్‌నందు వినుట ప్రారంభము చేసినప్పటినుండి, మేము క్రమముగా మా సంఘ కార్యక్రమములకు హాజరగుచున్నాము మరియు మన ప్రభువైన యేసుక్రీస్తును ఆత్మతోను మరియు సత్యముతోను ఆరాధించుచున్నాము. మీ యూట్యూబ్ ఛానెల్ వర్తమానములను వినిన తరువాత, నేను నా వ్యక్తిగత ప్రార్థనను మరియు కుటుంబ ప్రార్థనను ఏది చేయకముందే చేయుటకు ప్రారంభము చేశాను.

ఇటువంటి ప్రభావమును అనుభవించిన అనేకులనుండి మేము ప్రత్యుత్తరములను పొందుకొనుచున్నాము. ఇందుకోసమే ఈ యూట్యూబ్ ఛానెల్ పరిచర్యను ప్రారంభము చేశాము. దేవుని చిత్తము నెరవేరబడునట్లు ప్రార్థించుము.

ఈ సాక్ష్యములను బట్టి మేము ఎంతగానో కృతజ్ఞులమైయున్నాము మరియు ప్రపంచమంతట ఉన్న వ్యక్తులమీద మా పరిచర్య ప్రభావమును కలిగియున్నందుకు ఆనందించుచున్నాము.

## మీ విధులు

మీకు ఇష్టమైనట్లయితే, దయచేసి మా ప్రతిధ్వనించు పిలుపు ఛానెల్‌ను ఇక్కడ తెలియజేయబడుచున్న ఫోన్ నంబర్‌ను ఉపయోగించి సబ్‌స్క్రైబ్ చేయుము, 91- 9841071858.

మీరు నన్ను వ్యక్తిగతముగా వాట్సాప్ మరియు సెల్‌ఫోన్ ద్వార కూడ సంప్రదించగలరు 91- 98412 71858.

మేము మీతో సన్నిహిత సహవాసమును కలిగియుండాలని కోరుకొనుచున్నాము కావున దయచేసి పైన తెలుపబడిన రెండు మొబైల్ నంబర్లను మీరు భద్రపరచుకొనండి. ఈ పరిచర్యలో నిష్కపటముగా పనిచేయు ప్రతి ఒక్కరి కొరకు మీరు ప్రార్థించాలని మేము మిమ్ములను వేడుకొనుచున్నాము.

అదనముగా, మేము మీ సలహాలను మరియు సహకారమును ఈ పరిచర్యను అభివృద్ధి పరచుటకు స్వాగతిస్తున్నాము మరియు దీనిని ముందుకు తీసుకొని వెళ్లుటకు ముందుకు వచ్చి ప్రోత్సహించుము.

మేము అనేక ఆత్మసంబంధమైన యుద్ధములను ఎదుర్కొనుచున్నాము, మరియు అనేక తోటి దైవజనులు అనగా మాతో కలసి పనిచేయుచున్నవారు శరీరపరముగా అనేక బలహీనతలతో బాధించబడుచున్నారు. మేము మీ పైన దేవుని కాపుదల ఉండాలని ప్రార్థించుచున్నాము. దేవుని కృప మీతో కూడ ఉండునుగాక. ఆమేన్!

**క్రీస్తుయేసునందు మీ సేవకులు,**

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

**(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com**

1వ పేజీ తరువాయి భాగము

ఈ ధైర్యమును ఎక్కడనుండి పొందుకున్నాడు? అది అతనిలో పనిచేయు పరిశుద్ధాత్ముని శక్తియే.

### క్రియలు చేయు విశ్వాసము!

అపొస్తలుల కార్యములు 3వ అధ్యాయము మార్పును తీసుకొని వచ్చు పరిశుద్ధాత్ముని శక్తిని చాలా స్పష్టముగా తెలియజేస్తుంది మరియు అది ఏ విధముగా సాధారణ వ్యక్తులను వారి విశ్వాసమును క్రియ రూపకముగా చూపడము ద్వారా అసాధారణమైన వ్యక్తులుగా మార్చగలుగుతుందో చూడగలము. మనము మన విశ్వాసమును క్రియరూపకముగా ఉంచినట్లయితే ఏమి సంభవించును అనే దానికి ఒక చక్కని ఉదాహరణను మనకు అందించుచున్నది. పరిశుద్ధాత్మ శక్తి పొందుకొన్న తరువాత శిష్యుల చేత చేయబడిన మొదటి సూచకక్రియను ఈ అద్యాయము వివరిస్తుంది.

**అపొస్తలుల కార్యములు 3వ అద్యాయము. పేతురు మరియు యోహాను.**

ఈ వాక్య భాగమును మనము పరిశోధిద్దాము.

పేతురు మరియు యోహానుల మరియు కుంటివాని జీవితములో ఇది మరొక సాధారణ దినమై ఉండవచ్చును. మనము అర్థము చేసుకొనుటకు గాను, కుంటివానిని టామ్ అని సూచిద్దాము.

ముగ్గురు కూడ వారు అనుదినము చేయు కార్యములను అనుసరించియుంటారు, అనగా దేవాలయమునకు వెళ్లుటకు సిద్ధపడియుంటారు పేతురు మరియు యోహాను ప్రభువును ఆరాధించడానికి వెళ్లియున్నారు, అయితే టామ్ తన ఆర్థిక ఆధారము కొరకై అక్కడికి తీసుకొనిరాబడ్డాడు. దేవుడు ఆ దినమున ఎటువంటి ప్రణాళికను కలిగియున్నాడో ముగ్గురిలో ఎవరికి తెలియదు. అది జీవితమును మార్చు దినమని వారు గ్రహించినట్లు నేను అనుకొనడములేదు.

## ముందు జరిగిన కథ

ప్రతిదినము చేయుచున్నట్లుగానే, పేతురు మరియు యోహానులు దేవాలయమునకు వెళ్లారు. ఆ దినమున, వారు టామ్‌ను అనగా దేవాలయపు ద్వారము దగ్గర కూర్చొనియున్న టామ్‌ను కలవవలసి వచ్చినది. ఈ టామ్‌ను ప్రతి దినము కొందరు మోసుకొని వచ్చి అక్కడ కూర్చుండబెట్టువారు. ఈ టామ్ అక్కడ కూర్చొని బిక్షము అడుగుచు ఉండేవాడు. టామ్ పుట్టుకనుండియే నడువలేక కుంటివాడుగా ఉన్నాడు. అతడు 40 సంవత్సరముల వయస్సు కలిగినవాడు. ఇతడు అందరికి తెలిసినవాడైయుండవచ్చును మరియు సమీపములో ఉన్నటువంటి యూదులకు బాగా తెలిసినవాడై యుండవచ్చును. ఈ వ్యక్తిని చూస్తు వందలమంది ప్రజలు దేవాలమునకు పోవుచు మరియు వచ్చుచు ఉండిరి, కొందరు అతనికి కొంత డబ్బును ఇచ్చుచు మరియు మరి కొంతమంది అతనిని పట్టించుకొనక ఉండియుండవచ్చును.

బాధకరమైన విషయము ఏమనగా ఈ మనుష్యుడు 4 దశాబ్దములు అతని జీవితములో దేవాలము బయటనే కూర్చుండి ఉండిపోయాడు. మీరు ఒకవేళ అతనిని అడిగినట్లయితే, అతను దేవాలయము యొక్క ఆచార మరియు సాంప్రదాయములన్నిటిని, ప్రజల మరియు కుటుంబముల యొక్క వివరములన్నిటిని అనగా సంఘమునకు వచ్చు వారి పేర్లన్నిటిని చెప్పగలడు. 40 సంవత్సరములుగా అతడు వినుచుండుటవలన దేవాలయములో పాడుచున్న పాటలను మరియు సంఘ నాయకులందరిని అతడు బాగుగా ఎరిగియుండి ఉంటాడు. అతడు ఎన్నో వర్తమానములను విని ఉండవచ్చును, అయినప్పటికి, అతడు ఇంకను దేవాలయము బయటనే కూర్చుండియున్నాడు. దేవాలయములోనికి అతనిని తీసుకొని పోవుటకు ఎవరు కూడ లేరు.

ఇది మనకు తెలిసిన విషయములాగానే అనిపిస్తుందికదా? మనలో కొందరు ఈ మనుష్యునివలె ఉన్నారు. దేవుడు ఎవరో మనకు తెలుసు, మనము ఆయన ఆశ్చర్యకార్యములను, ఆయన గొప్ప శక్తిని విని యున్నాము మరియు మనము అనేక వర్తమానములను మరియు అనేక పాటలను విన్నాము. అయితే మనము ఇంకను ఆయన సన్నిధికి బయటనే నిలిచియున్నాము, దేవునితో వ్యక్తిగత సంబంధమును కలిగియుండలేని పరిస్థితి. మన గత మహిమను గురించి మనలో కొందరు పాడుచున్నారు. మేము ఇలా ఉండేవారిమి, అలా ఉండేవారిమి, అయితే ప్రస్తుత పరిస్థితి ఏమిటి? క్రీస్తుతో మీరు నడుచుట ఎక్కడ? మీరు ఆయన సన్నిధికి బయట ఉన్నారా లేక లోపల ఉన్నారా?

టామ్‌ను దేవాలయములోనికి తీసుకొని వెళ్లుటకు ఎవరు లేరు. మీరు దేవుని సన్నిధికి దూరముగా కూర్చొని ఉన్నట్లయితే, చాలా దూరముగా ఉన్నట్లయితే, ఈ వర్తమానము మిమ్ములను దేవుని సన్నిధికి దగ్గరగా తీసుకొని వచ్చును గాక.

అకస్మాత్తుగా ఆ దినము, తన అలవాటు ప్రకారము బిక్షమును అడుగుచున్న సమయములో పేతురు అతనిని ఏకదృష్టితో చూచాడు.

తరువాయి భాగము 6వ పేజీలో


**नहेम्याह बाइबल कॉलेज**
**रेसिडेन्शल कॉलेज, चेन्नई।**

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE REACHING NATIONS

माध्यम: हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

Regd. candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd. 1969

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 54 वर्षों से सेवारत वरिष्ठ पासवान

Diploma in Ministry : One year
Diploma in Theology : Two years
Bachelor of Theology : Three years

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

**Contact : The Chairman, Nehemiah Bible College.**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

అక్టోబర్ 19 2023 నుండి నవంబర్ 18 2023 వరకు

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## స్తుతించుట కొరకు విషయాలు

అక్టోబర్ 19. 1969 నుండి మాసపత్రిక పరిచర్యలో మా సమర్పణను బట్టి ఆయన ఆశీర్వదించినందుకు

అక్టోబర్ 20. మా మాసపత్రిక పరిచర్య ద్వార సువార్త అందని వారికి సువార్తను ప్రకటించు విషయములో ఆయన ఆశీర్వదించినందుకు

అక్టోబర్ 21. 55వ సంవత్సరములోనికి ప్రవేశించుచున్న సందర్భముగా వార్షిక కన్వెన్షన్‌ను నిర్వహించుటకు మాకు సహాయము చేసినందుకు.

అక్టోబర్ 22. గత నెలలో ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కార్యక్రమములను ఆశీర్వదించినందుకు

అక్టోబర్ 23. మా ముద్రణాయంత్రములో 16 భాషలలో మా మాసపత్రికను ముద్రించి, ప్రచురించి మరియు వాటిని మిషన్ ఫీల్డులకు పంపించుటకు మమ్ములను బలపరచి-నందుకు

అక్టోబర్ 24. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు అదే విధముగా వారి కుటుంబముల పట్ల ఆయన కృప చూపినందుకు.

అక్టోబర్ 25. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అభివృద్ధిని బట్టి

అక్టోబర్ 26. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు

అక్టోబర్ 27. మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబముల కాపుదలను బట్టి

అక్టోబర్ 28. పలురకములైన పరిచర్యల ద్వార సువార్తను వ్యాపింప-జేయు విషయములో సీనియర్ పాస్టర్ యొక్క సమర్పణను బట్టి

అక్టోబర్ 29. మన దేశమును కాపాడుచున్నందుకు

అక్టోబర్ 30. ఇతర పరిచర్యలకు కూడ సహకారమును అందించుటకు మమ్ములను బలపరచుటను బట్టి

అక్టోబర్ 31. మా సహకారులు మరియు పరిచర్యలో వారి పాలుపంపు-లను బట్టి

నవంబర్ 01. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు కార్యక్రమములన్నిటిని బట్టి.

నవంబర్ 02. బైబిల్స్‌ను మరియు క్రైస్తవ సాహిత్యములను ముద్రించుటలో ప్రపంచమంతట పాలుపంపులు పొందుచున్న వారి అక్కఱలను బట్టి

నవంబర్ 03. దైవిక కాపుదల మరియు చక్కని ఆరోగ్యముతో మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును ఆశీర్వదించినందుకు

## ప్రార్థించుటకొరకు విషయాలు

నవంబర్ 04. మా ఆంగ్ల ఉపసంపాదకుల డాక్టర్. ఎ. రిచర్డ్ సామ్యేల్ గారి మరణమువలన దు:ఖతప్తులైన కుటుంబికులను దేవుడు ఆదరించులాగున

నవంబర్ 05. ప్రధానసంఘమునకు మరియు దాని శాఖలకు సంబంధించిన ప్రతిధ్వనించుపిలుపు విశ్వాసులు మరియు వారి కుటుంబముల క్షేమము కొరకు

నవంబర్ 06. మత్తు మందులకు బానిసలైన పిల్లల మరియు యౌవనస్థుల కాపుదల కొరకు

నవంబర్ 07. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబముల కాపుదల మరియు వారి చక్కని ఆరోగ్యము కొరకు

నవంబర్ 08. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల యొక్క క్రమశిక్షణ మరియు సమర్పణకొరకు

నవంబర్ 09. మా సీనియర్ పాస్టర్ తన జీవిత చరిత్రను వ్రాయుటకు అనుమతించుట మరియు నడిపించుట మరియు ఈ ప్రయత్నములో ఆయన నిరంతరము నడుపుదల కొరకు.

నవంబర్ 10. అన్ని దేశాలలో ఐక్యత మరియు సమాధానము కొరకు.

నవంబర్ 11. ప్రపంచమంతట ఉన్న ప్రజల కాపుదల మరియు క్షేమము కొరకు.

నవంబర్ 12. భారతదేశములో సువార్త అందని ప్రదేశములను చేరుటలో మమ్ములను బలపరచినందుకు.

నవంబర్ 13. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబము యొక్క చక్కని ఆరోగ్యము కొరకు.

నవంబర్ 14. ప్రపంచమంతట ఉన్నటువంటి చిన్న పిల్లల అక్రమ రవాణ నిర్మూలన కొరకు.

నవంబర్ 15. అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములపైన ఆశీర్వాదము మరియు కాపుదల కొరకు.

నవంబర్ 16. ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల ఉద్యోగస్థుల కాపుదల మరియు మంచి ఆరోగ్యము కొరకు.

నవంబర్ 17. ఒమిక్రోన్ మరియు బి ఎ. 2. 86 వంటి కరోనా వేరియంట్ల వ్యాప్తి అరికట్టబడుటకు.

నవంబర్ 18. అన్ని క్రైస్తవ పరిచర్యలలో గొప్ప అద్భుతములు, సూచక-క్రియలు మరియు ఆశ్చర్యకార్యములు సంభవించుట-కొరకు.

4వ పేజి తరువాయి భాగము

పేతురు మరియు యోహానులు అతనితో మాతట్టు చూడుమనిరి. పేతురు అతనిని తేరిచూచుటకు గల కారణము ఏమిటి? టామ్ పేతురు మరియు యోహానును సాధారణమైనదానిని అడుగుచున్నట్లు కనిపించటములేదు. దేవాలయములోనికి వెళ్లు ప్రతి ఒక్కరిని అడుగుచున్నట్లుగానే ఇది ఉన్నది. ఏది ఏమైనా, పేతురు టామ్ పూర్తిగా తన మనస్సును అతనిపై ఉంచాలని కోరుకున్నాడు ఏలయనగా వారి జీవితములలో ఏదో ఒక ప్రాముఖ్యమైన సంఘటన జరుగబోవుచున్నదని అతనికి తెలుసు. అతడు తన విశ్వాసమును కార్యరూపములో ఉంచబోవుచున్నాడు. కాబట్టి, అతడు టామ్ యొక్క పూర్తి శ్రద్ధను కోరుకొన్నాడు.

పరిశుద్ధాత్మ మనమీదికి వచ్చునప్పుడు, ప్రభువు కొరకు ఘన కార్యములు లేక అసాధారణమైన కార్యములు చేయుటకు ఆయన మనకు శక్తిని అనుగ్రహించును. వారి విశ్వాసము కార్యరూపములో ప్రారంభమయినది. అది కార్య రూపములో ఉన్న విశ్వాసము. మన విశ్వాసము అసాధారణమైన విశ్వాసమై యుండాలని దేవుడు ఎదురు చూచుచున్నాడు.

**1. అసాధారణ విశ్వాసము అసాధారణమైన దృష్టిని కోరుకుంటుంది- దృశ్యమైన దానికి అవతల చూచుటకు సామర్థ్యము కలిగియుండుట.**

టామ్ యొక్క శారీరక పరిస్థితికి అవతల పేతురు చూశాడు. అతడు పుట్టుకతో కుంటివాడు, బిక్షగాడు, ఆర్థికముగా లేమిలో ఉన్నటువంటివాడు, తన ప్రతిదిన బాధ్యతల విషయమై ఎవరో ఒకరిమీద ఆధారపడవలసి యున్నది. పేతురు కొన్ని నాణెములు ఇచ్చి ప్రభువును ఆరాధించుటకు వెళ్లవలసియుండేది, అయితే అతడు అక్కడ నిలిచి అతనితో కొంత సమయము గడిపాడు. పేతురు దేవాలయమునకు వెళ్లుటకు త్వరపడుచు ఉండి ఉండవచ్చును, అయితే అతడు ఈ టామ్ కొరకు సమయమును గడిపాడు. మన చుట్టు ఉన్న ప్రజల కొరకు మనము సమయమును కలిగియున్నామా? లేక మన స్వంత పనిని చేస్తు అటు ఇటు తిరుగుటకు మనము తీరిక లేకుండ ఉన్నామా? మనలో కొందరు వ్యక్తిగత, వృత్తికి సంబంధించిన మరియు ఆత్మ సంబంధమైన జీవితాలమీదనే కేంద్రీకరించుచు మన చుట్టు ఉన్న ఇతరుల అక్కఱలను చూచుటలో విఫలమవుచున్నాము.

పేతురు నిలిచియుండిపోయినట్లు మనము ఇక్కడ చూస్తాము! దేవాలయములోనికి వెళ్లకుండ ఒక్క మనుష్యుడి కొరకు నిలిచిపోయాడు. అతడు తన బోధకుని నుండి ఒక మనుష్యుని కొరకు నిలిచియుండుట! అనే దానిని నేర్చుకొని ఉంటాడని నేను అనుకొనుచున్నాను.

యేసు మేడిచెట్టు మీద కూర్చొనియున్న ఒక మనుష్యుని కొరకు నిలిచిపోయాడు. 12 సంవత్సరముల నుండి రక్త స్రావ రోగముతో బాధపడుచున్న ఒక స్త్రీ కొరకు నిలిచిపోయాడు. ఆయన బావి దగ్గర ఒక స్త్రీని కలవడానికి ప్రయాణము చేసి అలసిపోయాడు. దెకపొలి దగ్గర మానసిక ఆరోగ్యము లేని వ్యక్తిని కలవడానికి పెద్ద తుపానును దాటి వచ్చాడు. కాబట్టి పేతురుకు ఒక మనుష్యుడి యొక్క ప్రాధాన్యత తెలుసు! మన గురించి మనము ఆలోచిద్దాము. ఎవరికైనా ప్రేమను చూపుటకు, శ్రద్ధను చూపుటకు లేక లక్ష్య పెట్టుటకు మనము నిలిచియుండిన చివరి సమయము ఏది?

పేతురు శారీరక అక్కఱకు అవతల అనగా అతని ఆత్మ సంబంధమైన విడుదలను చూచుటకు సామర్థ్యము కలిగియుండెను. అతడు మా వైపు చూడుమని చెప్పెను... అతడు వారి యందు లక్ష్యముంచెను... ప్రజల శారీరక పరిస్థితులకు అవతల మనము చూచుటకు సామర్థ్యమును కలిగియున్నామా? అనేకసార్లు మనము తీర్పు తీర్చే వారముగా ఉంటాము. ఎవరు యేసును అక్కఱగా కలిగియున్నారు మరియు ఎవరు కలిగియుండలేదు అని మనము నిర్ణయిస్తాము. మనము తరచుగా అతడు వినడు లేక అతనితో ఎవరు మాట్లాడుతారు అనే మాటలను వింటూ ఉంటాము. మన సాక్ష్యమును పంచుకొనుటకు మనము ఎన్నుకొన్నప్పుడు కూడ, మనము వ్యక్తులను ఏర్పరచుకొనువారమైయున్నాము. బాహ్యపరమైన ప్రత్యక్షతను చూచి వ్యక్తికి యేసు అవసరమా లేదా అని మనము నిర్ణయించుకుంటాము.

మన బాహ్యపరమైన కన్నులతో చూచు దానికి అవతల అసాధారణమైన దృష్టితో చూచుటను మనము ప్రారంభము చేసినప్పుడే మనము అసాధారణమైన విశ్వాసమును ఆచరణలో ఉంచగలము.

టామ్ ఒక ఆశ్చర్యకార్యమును ఎదురుచూడలేదు అదే విధముగా పేతురు స్వస్థత సేవను ప్రణాళికచేయులేదు, వారు వారి అసాధారణమైన విశ్వాసమును ఆచరణలో ఉంచడానికి ఇష్టపడినప్పుడు అసాధారణమైన కార్యములు చోటు చేసుకుంటాయి. మీ అసాధారణమైన విశ్వాసమును ఆచరణలో ఉంచుటకు మీరు ఇష్టపడుచున్నారా మరియు మీ విశ్వాసమును క్రియరూపకముగా ఉంచుటకు ఇష్టపడుచున్నారా?

లోతుగా చూచుటకు మన కన్నులను నిలుపుట. మీ చుట్టు ఉన్న ప్రజలను మీరు లోతుగా చూచిన చివరి సమయము ఎప్పుడు - మీ సంఘ సభ్యులను, వారు ఎవరు అనే దానికి అవతల,

తరువాయి భాగము 8వ పేజిలో

## నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: తమిళ్

సభ్యత్వముకొరకు రిజిష్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Diploma in Ministry : One year
Diploma in Theology : Two years
Bachelor of Theology : Three years

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

| | | |
|---|---|---|
| 1. ప్రార్థన కార్యక్రమము | - | 24 గంటలు |
| 2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది |
| 3. ప్రతిధ్వనించు పిలుపు | - | మాస పత్రికలు |
| ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్ | | |
| 4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్) | | |
| 5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు మరియు తమిళము |
| 6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్) | | |
| 7. శిక్షణ కార్యక్రమములు | | |
| 8. క్రూసేడులు | | |
| 9.సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట | | |
| 10. సువార్త ముద్రణా యంత్రము | - | ప్రచురణలు |
| 11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల | - | గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల |
| 12. సండేస్కూల్స్ | : | ఆదివారము ఉదయము 8:30 మరియు సాయంకాలము 4 గంటలకు |
| 13. తమిళ కార్యక్రమములు | : | ఆదివారము ఉదయము 8 మరియు 10 గంటలకు |
| 14. హిందీ కార్యక్రమములు | : | ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 15. తెలుగు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 5 గంటలకు |
| 16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 6 గంటలకు |
| 17. స్త్రీల ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 5:30 గంటలకు |
| 18. పురుషుల ప్రార్థన | : | శుక్రవారము సాయంకాలము 7 గంటలకు |
| 19. శిష్యత్వపు సమావేశము | : | శనివారము సాయంకాలము 6 గంటలకు |
| 20. గృహ కూడికలు | : | మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం. |
| 21. ప్రత్యేక ప్రభువు బల్ల | : | ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం. |
| 22. పరిచారకుల పున:సమీక్ష సమావేశము | : | మొదటి శనివారము సాయంకాలము 5:30 గంటలకు |
| 23. తలిదండ్రుల ప్రార్థన | : | మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 24. రాత్రి పార్థన | : | రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు |
| 25. ఉపవాస ప్రార్థన | : | మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు |
| 26. ప్రభువు బల్ల | : | రెండవ ఆదివారపు కార్యక్రమములు |
| 27. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన | : | ప్రతిరోజు రాత్రి 10 గంటలకు |
| 28. ఉద్యోగస్థుల ధ్యానము | : | ప్రతిరోజు ఉదయము 9 గంటలకు |
| 29. కార్యాలయము | : | ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప) |

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. “ECHO OF HIS CALL EDUCATIONAL TRUST” అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## తన వాగ్దానములను నెరవేర్చు ప్రభువు!

1969వ సంవత్సరములో ప్రభువు తన మహిమగల పరిచర్యకు నన్ను పిలిచాడు. 1971వ సంవత్సరములో మరొకసారి, యిర్మియా 51 : 20-23లో కనుగొన్న తన వాగ్దానములతో ఆయన నన్ను ప్రోత్సహించాడు.

నీవు నాకు గండ్రగొడ్డలివంటివాడవు యుద్ధాయుధమువంటివాడవు నీవలన నేను జనములను విరుగగొట్టుచున్నాను నీవలన రాజ్యములను విరుగగొట్టుచున్నాను.

నీవలన గుఱ్ఱములను రౌతులను విరుగగొట్టుచున్నాను. నీవలన రథములను వాటి నెక్కినవారిని విరుగగొట్టు చున్నాను.

నీవలన స్త్రీలను పురుషులను విరుగగొట్టుచున్నాను నీవలన ముసలివారిని బాలురను విరుగగొట్టుచున్నాను నీవలన యౌవనులను కన్యకలను విరుగగొట్టుచున్నాను.

నీవలన గొఱ్ఱెలకాపరులను వారి గొఱ్ఱెల మందలను విరుగగొట్టుచున్నాను నీవలన దున్నువారిని వారి దుక్కిటెద్దులను విరుగ గొట్టుచున్నాను నీవలన ఏలికలను అధిపతులను విరుగగొట్టుచున్నాను.

ఈ వాగ్దానములు నా పరిచర్యలో నెరవేర్చబడ్డాయి, ప్రతిధ్వనించు పిలుపు వీటినన్నిటిని కలిగియున్నది. ప్రతి కార్యము ప్రస్తుతము ప్రత్యేక పరిచర్యగా పనిచేయుచున్నది. మన ప్రభువు తన వాగ్దానముల విషయమై నమ్మదగినవాడుగా ఉన్నాడు.

వచనముల నెరవేర్పునకు సాక్ష్యులమై ఉందాము, నీవు నాకు గండ్రగొడ్డలివంటివాడవు యుద్ధాయుధమువంటివాడవు.......నీవలన ఏలికలను అధిపతులను విరుగగొట్టుచున్నాను (వచనములు 20 మరియు 23).

నేను 1978 మరియు 1980 మధ్య కాలములో ప్రభుత్వ సేవలో ఉన్నప్పుడు, చెన్నై తీరమున ప్రభుత్వ అధికారులకు నిర్ణయించిన క్వార్టర్స్‌లలో నేను నివసించవలసి ఉండెను.

## నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు..... యెషయా 54 : 17

ఆ కాలమున, ఆ ప్రదేశములో నివసించుచున్న ప్రభుత్వ అధికారులకు సువార్తను ప్రకటించుటకు నేను ఒక మెట్లు కలిగిన పెద్ద గదిని తీసుకున్నాను. అనేకమైన ఉన్నత అధికారులు దేవునిచేత తాకబడ్డారు మరియు వారి శరీర మరియు ఆత్మ విషయములో ఆశీర్వాదములను పొందుకున్నారు.

నాకు అవకాశము కలిగియున్న ప్రతిసారి, బహిరంగ సభలను కూడ ఏర్పాటుచేశాను. ఏది ఏమైనా, నన్ను ఇష్టపడని ప్రజలు కూడ ఉండిరి వారు నా పనికి ఆటంకము కలుగజేయుటకు ప్రజలను ప్రేరేపించిరి. వారు దూరమున నిలిచి నన్ను భయపెట్టుటకు బిగ్గరగా అరచేవారు. కొన్నిసార్లు, నా సభలకొరకు ప్రజలు గుమికూడినప్పుడు వారు నా చుట్టు కూడ నిలిచియుండేవారు. వారు ద్విచక్ర వాహనములలో వచ్చి, చేతులలో ఆయుధములను కలిగి వాటిని ముందుకు వెనుకకు కదలించుచు ఉండేవారు. శారీరక దాడులను కూడ నేను అనుభవించాను, అవి నన్ను ఎంతగానో భయపెట్టాయి. అదనముగా, వారు నాకు గదిని బాడుగకు ఇచ్చిన యజమానిని కలసి అతనిని ఒప్పించి ఇక ఎంతమాత్రము నాకు దానిని బాడుగకు ఇవ్వకుండ చేయుటకు కలిశారు.

ఈ సవాళ్లు అన్ని ఉన్నప్పటికి, ప్రభువు నన్ను ఎన్నటికిని విడిచిపెట్టలేదు. ఆయన నా స్థాయిని ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లాడు మరియు ఆయన బలమైన హస్తము నా మీద ఎల్లప్పుడు ఉండేది. నాకు వ్యతిరేకముగా పనిచేసిన వారి క్షమాపణ మరియు వారి రక్షణ విషయమై నేను దేవునికి ప్రార్థన చేశాను. ఏది ఏమైన, నేను వారిలో అనేకులను కలువలేకపోయాను. అయితే ప్రభువు నిజముగా వారిని దర్శించి వారికి తన రక్షణను అందించాడు అనునది నిజము.

కీర్తనకారుడు సెలవిచ్చినవిధముగా, యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి, ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు (కీర్తన 34 : 8).

*******

6వ పేజి తరువాయి భాగము

వారు ఎక్కడ నుండి వచ్చారు, మరియు వారు ఏ విధముగా కనిపిస్తున్నారు? వారి గురించి లోతుగా తెలుసుకొనుటకు కొంత సమయమును కేటాయించుము!

సౌలు మరియు మార్కు అను మారు పేరుగల యోహానుల జీవితములను లోతుగా మరియు ప్రత్యేకతను బర్నబా చూశాడు. దేవుడు మనకు ప్రజలను వారి బాహ్యాపరమైన ప్రత్యక్షతలకు అవతల మరియు వారి ఆత్మ సంబంధమైన అక్కఱలను లోతుగా చూచుటకు దృష్టిని అనుగ్రహించునుగాక.

## 2. అసాధారణమైన విశ్వాసము అసాధారణమైన ధైర్యమును పుట్టిస్తుంది!

మనలో అనేకులం మన అనుదిన కార్యములకు అంటిపెట్టుకొని క్షేమముగా ఉండుటకు ప్రాధాన్యతను ఇస్తు, ఎటువంటి కష్టము లేకుండ విలాస-వంతముగా ఉండుటకు ఇష్టపడుదురు. ప్రత్యేకముగా మనకు వయస్సు పెరుగుచున్నప్పుడు, మనలో కొందరు తక్కువ సాహస కార్యములు చేయువారుగా మార్పు చెందుదురు. మరియు నేను కూడ ఇటువంటి గుంపునకు చెందినవాడను. నేను అనేక క్రేజి మరియు సాహసకార్యములు చేయు అలవాటును కలిగియుంటిని అనగా భయము పుట్టించు బైక్ స్వారీ మరియు గుండ్రముగా తిరుగు రైలు మార్గము, ఊహించని ఉద్వేగమును అనుభవించు వాడుక కలిగియుంటిని. ఏది ఏమైనా, సమయము గడుస్తున్న కొలది, నా దృక్పథము మారిపోయినది. నేను ఎందుకు అనవసరమైన రిస్క్ తీసుకోవాలి

మరియు ఏదైనా పొరపాటు జరిగితే పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించడము మొదలుపెట్టాను. నావలె మనలో అనేకులు సురక్షితముగా ఉండుటకు ప్రాదాన్యతను ఇస్తారు.

ప్రత్యేకముగా మన దగ్గర చిల్లర లేనప్పుడు, మనలో అనేకులు చేసే విధముగా పేతురు ఆ వ్యక్తిని పట్టించుకోకుండ లేక యోహానుతో మాట్లాడుచు నడుచుకొనుచు వెళ్లి ఉండవలసినది. అయితే అతడు ధైర్యముతో కూడిన ఒక అడుగును ముందుకు వేసి వెండి బంగారములు నా యొద్ద లేవు అయితే నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను అని చెప్పాడు.

ఇది కేవలము ధైర్యముతో కూడిన ఒక కార్యము మాత్రమే కాదు, గాని ఇది అసాధారణమైనది. పేతురు తన విశ్వాసమును మనిషిలోనికి ప్రవేశపెట్టుచుండెను. ఈ సంఘటన అపొస్తలుల కార్యములు 14 : 8-19 వచనములలో ఉన్న సంఘటనను పోలియున్నది. అక్కడ పౌలుగారు కుంటివాడిని స్వస్థపరచాడు. ఏది ఏమైనా, వ్యత్యాసము ఏమనగా పౌలు స్వస్థపరచిన వ్యక్తికి స్వస్థత పొందుకోవడానికి విశ్వాసము ఉండెను. అయితే పేతురు స్వస్థపరచిన వ్యక్తికి విశ్వాసము ఉన్నదో లేదో అన్న విషయమును బైబిల్ తెలియజేయలేదు. అయినప్పటికి, పేతురు మరియు యోహానులు ధైర్యముతో ఈ వ్యక్తియొక్క జీవితములోనికి వారి విశ్వాసమును ప్రవేశపెట్టారు.

మన చుట్టు ఉన్న ప్రజల జీవితములలోనికి విశ్వాసమును ప్రవేశపెట్టుటకు దేవుడు మనలను పిలిచాడు. మనము విశ్వాసమును ప్రవేశపెట్టుచున్నామా? విశ్వాసమును కలిగియున్న వారికే విశ్వాసమును పంచుటకు మనము సంతోషించుచున్నాము, గాని ఇతర విశ్వాసములు కలిగినవారికి లేక అసలు విశ్వాసము లేనివారికి మన విశ్వాసమును పంచుటలో వెనుకాడు-చున్నాము.

ప్రియమైన స్నేహితులారా, మన చుట్టు ఉన్న ప్రజలకు మన విశ్వాసమును పంచిపెట్టు సమయము ఇది. ఎవరో ఒకరి జీవితములో మన విశ్వాసమును విత్తుటకు మన సమయమును ఖర్చు పెడదాము.

తన స్థిర విశ్వాసమును ఆచరణలో ఉంచుటకు పేతురు ధైర్యమును కలిగియుండెను. ఆ మనుష్యుడు స్వస్థతను పొందుకొనకపోతే ఏమి సంభవిస్తుంది అని ఒక నిమిషము కూడ అతడు సందేహించలేదు. పేతురు ధైర్యముతో, లేచి నడువుమని చెప్పాడు. ఈ మనుష్యుడు పేతురు చెప్పిన ఈ ఆజ్ఞను అర్థము చేసుకొనలేదు. తరువాయి వచనము చెప్పుచున్నట్లుగా, పేతురు అతని చేయి పట్టుకొని నిలిచియుండుటకు అతనికి సహాయమును చేశాడు. ఇది ఎప్పుడైతే ఆ మనుష్యుడు నేను లేచి నడవగలను అని భావించాడో అప్పుడు చోటుచేసుకొనినది.

లేచి నడువుమని పేతురు చెప్పాడు.

నేడు, ఆనేకమంది ప్రజలు వారి కుడిచేతిని పట్టుకొని వారిని లేవనెత్తువారు కావాలని ఎదురుచూచుచున్నారు. వారు దేవుని సన్నిధికి అతి సమీపముగా ఉన్నారు గాని ఇంకను ద్వారమునకు బయటనే ఎదురుచూచుచున్నారు. ఇది అసాధారణమైన ధైర్యమును కోరుకుంటుంది.



***Healing in the name of Jesus Christ!***

పేతురు మరియు యోహానులు టామ్‌చేత ఆటంకపరచబడలేదు, గాని శక్తితో సువార్తను ప్రకటించి దేవుని శక్తిని ప్రదర్శించుటకు వారిని బలపరచిన ఒక వ్యక్తిగా అతనిని చూశారు.

వారి విశ్వాసముయొక్క నడతలో వారిని వారు ప్రత్యేకపరచుకోకుండ ఉండటము క్రైస్తవులకు చాలా ప్రాముఖ్యము. దేవునితో వ్యక్తిగతముగా సమయమును కలిగియుండుట మంచిదే గాని అదే విధముగా ఇతరులపై మన సమయము, ప్రయత్నము మరియు వనరులను ఉపయోగించుట ప్రాముఖ్యము. మీ చుట్టు ఉన్న ప్రజలతో మరియు నీతో కలుసు ప్రజలతోఅసాధారణమైన ధైర్యముతో జీవమును గూర్చి మాట్లాడుము. సురక్షితముగా ఉండాలని కోరుకొనక విశ్వాసమును క్రియలలో ఉంచుము.

## 3. అసాధారణమైన విశ్వాసము అసాధారణమైన సవాళ్లను తీసుకొనివస్తాయి!

మన విశ్వాసము కదలనిదై యున్నప్పుడు, అది అసాధారణమైన విశ్వాసమునకు నడిపిస్తుంది, అదే అసాధారణమైన సవాళ్లను తీసుకొని వస్తుంది. క్రైస్తవ మార్గము అనేది అనేక సవాళ్లతో నిండియున్నది, మరియు బైబిల్ మన మార్గము గులాబీలతో వేయబడిన పడకగా ఉంటుంది అని తెలియజేసినదా? లేదు మనలను మనము ఉపేక్షించుకొని సిలువను యెత్తుకొని యేసును వెంబడించాలి అని బైబిల్ తెలియజేస్తుంది.

జీవితమును మార్చిన ఆశ్చర్యకార్యమును అనుభవించిన తరువాత, పేతురు మరియు యోహాను గౌరవించబడలేదు, సంబరాలు వారి విషయమై జరువబడలేదు బదులుగా వారు చెరసాలలో వేయబడ్డారు. నా ప్రియమైన స్నేహితులారా, మన జీవితముల కొరకు దేవుడు ఉద్దేశించిన వాటిని నెరవేర్చకుండ సాతాను సాధ్యమైన ప్రతి ఆటంకమును తీసుకొని వస్తాడు. ఏది ఏమైనా, ఎవరి శక్తి లేక పాతాళము మనకొరకు దేవుడు కలిగియున్న ప్రణాళికను ఆపలేరు.

పేతురు మరియు యోహానులు చెరసాలలో వేయబడ్డారు, తీవ్రముగా బెదరించబడ్డారు, మరియు మాట్లాడకూడదని ఆజ్ఞాపించబడ్డారు గాని వారిని ఏదియు ఆపలేక పోయినది.

నా ప్రియమైన స్నేహితులారా, అసాధారణమైన సమయములు అసాధారణమైన కొలతలకు పిలుపును ఇస్తాయి. మనము మన విశ్వాసమును ఆచరణలో ఉంచినప్పుడు, మనము అనేక సమస్యలను మరియు సవాళ్లను ఎదుర్కొంటాము, అయితే మనము మన విశ్వాసమును గట్టిగా పట్టుకొనవలసిన వారమై యున్నాము. మన బహుమానము పరలోకములో ఉన్నది కాబట్టి మన పిలుపునకు మనము నమ్మకముగా నిలిచియుండాలి. మనము వెనుకకు చూడకూడదు లేక వెనుక అడుగ వేయకూడదు, అయితే ముందుకు నిరంతరము వెళ్లే వారమై యుండాలి.

అపొస్తలుల కార్యములు 14 : 22 శిష్యుల మనస్సులను దృఢపరచి విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి.

కీర్తనలు 34 : 19 నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును.

భక్తిగల జీవితము శ్రమలు లేనిది ఎంతమాత్రము కాదు. చరిత్రను మనము చూచినప్పుడు, విశ్వాసము కలిగిన స్త్రీ, పురుషులు శ్రమలను మరియు ఇబ్బందులను అనుభవించారు. సమస్యలను అనునవి క్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు జీవితములో భాగము. సంఘముగా కూడుకొనుకొనువారికి మరియు కూడుకొననివారికి సమస్యలు అనేవి జీవితములో భాగము. గాని దాని అర్థము నీవు చెడ్డ వాడివి లేక కీడుచేసే వ్యక్తివని కాదు. ఏది ఏమైనా, వ్యత్యాసము ఏమనగా దేవుని కుమారుడు శ్రమలను అనుభవించుచున్నప్పుడు, దేవుడు దానిని ఎరిగినవాడని మరియు మనము ఆయన చేతులలో క్షేమముగా ఉంటామని నిశ్చయతను కలిగియుండగలము అనునది నిజము.

మీ పరిస్థితి ఎంతటి నిరీక్షణలేనిదిగా కనిపిస్తు ఉన్నప్పటికి, మీరు ఒంటరివారు కారు. దేవుడు మిమ్ములను లక్ష్యము చేయుచున్నాడు మరియు మీ కష్టములలో ఆయన మీతో కూడ ఉన్నాడు. మీ అసాధారణమైన విశ్వాసమును నేడు కార్యరూపములో ఉంచుము.

*******


## NEED LIBRARY BOOKS

We need Tamil, English and Hindi books for our Libraries at **St. Paul's Matriculation School and Nehemiah Bible Colleges.** If you have new or old books in good condition and if you are willing to donate, kindly communicate with us.

- Pr. S. Sam Selva Raj, Editor
+91-98412 71858

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

# URGENT

We need about 1000 Hindi Christian Books for our Nehemiah Bible Colleges. Please inform us the possibility of procuring the theological Hindi books.

- Pr. S. Sam Selva Raj, Editor
+91-98412 71858

## OUR BANK DETAILS:

***1. Bank : State Bank of India***

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **S. Sam Selva Raj** |
| A/C No. | : | **1023 2934 679** |
| IFSC | : | **SBIN 00 00 249** |
| SWIFT CODE | : | **SBI NIN BB 455** |

***2. Bank : ICICI Bank***

| | | |
|---|---|---|
| Branch | : | **Anna Salai, Chennai-6** |
| Name | : | **Echo of His Call** |
| A/C No. | : | **6038 0502 2319** |
| IFSC | : | **ICIC 000 6038** |

***3. Bank : State Bank of India***

**(This Account is for Tax Exemption for Indians only )**

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **Echo of His Call Educational Trust** |
| A/C No. | : | **1023 2923 805** |
| IFSC | : | **SBIN 00 00 249** |

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/21-23**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"**
on 6th OCTOBER, 2023
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**